The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions.

గోలకొండపత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, 3-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౪

103744

హైదరాబాదు, (దక్కన్.)
GOLCONDA PATRIKA.
HYDERABAD, (Dn.)

ఒకవారము నెరువాత ప్రాశస్త్యలిపికోరిన వెంటనే పరిమితి లేదు.

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౪ అంగీరసనామ సం॥ ఆశ్వీజ బ॥ ౫ బుధవారము 19-10-32 { సంచిక ౯౬

జాతిసమితి

[గతసంచిక తరువాయి]

నిర్మాణనీతి

జాతి సమితియొక్క అంగములలో జనీవావద్ద నుండు శాశ్వత కార్యనిర్వాహక వర్గ మొకటి.

సమితి:—సమితి యనునది మరియొక యంగము. ఈ సమితియందు జాతిసమితి సభ్యదేశములు ప్రాతినిధ్యము వహించి ఓటిచ్చుటకు పంపిన సభ్యు లుందురు. ఒక్కొక్క సభ్యదేశము నుండు నంతవరకు సభ్యులను ముగ్గురిని పంపవలసి యుండును.

సభ:—ఇది మరియొక యంగము జాతిసమితి ప్రారంభమున, సభలో ౯ మంది ప్రతినిధులు మాత్రమే యుండిరి. అందును ౫ గురు మాత్రమే శాశ్వత సభ్యదేశముల ప్రతినిధులు. అయిదు స్థానములలో ఒకటి అమెరికాకు యివ్వబడెను. అమెరికా తర్వాత చేరనలేదు. తక్కిన ౪ స్థానములును సమితి ఎన్నుకొను ౪ గురు సభ్యులచే పూరింప బడవలసి యుండును. ఈ నల్గురు సభ్యులలోను యేదేశస్థు లుండవలసినది సమితియే ఓట్ల మూలమున నిర్ణయింపవలెను. అయితే ఒకటి, యితర జాతులకుకూడ తగిన అవకాశము నివ్వవలయును ఇదిజాతి సమితియొక్క స్వరూపము. జనీవాదగ్గర ఒక శాశ్వత కార్యనిర్వాహక వర్గము, ఒకసమితి, ఒకసభ

జాతిసమితి పనిచేయుతీరు

జాతి సమితియందు సభ్యతను స్వీకరించిన దేశములలో నేదైకిగాని తామ్మొనరచుకొన్న సంధివిషయమున చిక్కులు వచ్చినట్లైన వాటిని మధ్యస్థుల మూలమున పరిష్కరించుకొనవలెను. ఈచిక్కులు సంధిపత్రములలోని మాటలకును వాక్యములకును అర్థమును వివరించి నిర్ణయించుటచే తీర్మానింప సాధ్యమై యుండవలెను. ఇట్టి చిక్కులు అంతర్జాతీయమైన ఒకన్యాయ స్థలము నకూడ పరిష్కరింప బడవచ్చును.

పరిష్కారము చేసిన తరువాత వాది ప్రతివాదులలో యెవరైనను దానిని ధిక్కరించినచో జాతిసమితి ఆర్థిక బహిష్కార శాస్త్రమును ప్రయోగింప వలయును. అనగా అట్లు ధిక్కరించిన దేశమును జాతి సమితి సభ్యదేశము లన్నియు వెలివేసి, దానితో ధనసంబంధమునుగాని వ్యాపార సంబంధమునుగాని మానవలసి వలయును.

వివాదముల పరిష్కారము

సంధి విషయకముగు కలహములయందు జాతిసమితికే మధ్యస్థులము చేయుటకు తగినంత కాలము నివ్వవలెను. కలహించు పక్షములు ౩ నెలల వరకును పోరాటే చర్యను పుచ్చుకొన కూడదు. ఇందువల్ల జాతిసమితి మధ్యస్థుల నేర్పాటుచేయుటకుగాని కలహ విషయమున అంతర్జాతీ యన్యాయావేత్తకు తెల్పుటకుగాని యవకాశము దొరకును. తర్వాత మధ్యస్థ సంఘముగాని అంతర్జాతీ యన్యాయస్థానముగాని తీర్పుచెప్పుటకు తగిన అవకాశము గలుగజేయుటకై కలహ కర్తలు తీర్పు చెప్పబడునంత వరకు యుద్ధమునకు పూనుకొనకూడదు. అట్లు ఏ పక్షములలో యెవరైనను లోబడక పనిచేసినచో వారిని ఆర్థిక బహిష్కారమును వెలిసి అనుభవింప వలసియుండును. ఇతరకలహ విషయములన్నియు, అనగా అంతర్జాతీయ గౌరవమునకు సంబంధించిన కలహ విషయములు సభకు తెలుప బడవలెను.

ఈవిషయమునందుకూడ కలహించు జాతులు మూడు నెలలవరకు ఆగియుండవలెను. ఈవిధముగా సభ విమర్శ చేయుటకును కమీషన్లను ఏర్పాటుచేసి కలహ విషయమును విచారించుటకును, తన యభిప్రాయమును తెల్పుటకును తగిన కాలము నియ్యవలెను. అయితే యేకగ్రీవమైననే తప్ప ఆ యభిప్రాయమునకు విలువ యుండదు. ఇంకొకవిషయము; సభయందు సభ్యులౌచుండిన రెండు దేశముల ప్రతినిధులున్నను వారి ఓట్లు లెక్కకురావు అనగా ఆకలహించు పక్షముల వారి ఓట్లుతప్ప మిగత వారియొక్క యేకాభిప్రాయమే యేకగ్రీవము. ఇట్లుచేయబడిన పరిష్కారము నే పక్షమువారు సమ్మతింపకపోదో ఆపక్షము సమితికి అప్పీలు చేసికొనవచ్చును. ఈ సందర్భమునకూడ తీర్మానము యేకగ్రీవముగా నుండవలెను. యేకగ్రీవముగా నుండవలెనే అర్థము.


నీవు దర్శించవలెను.

EDSU Fabrics

అలావుద్దీన్ బిల్డింగు పత్థర్ గట్టి హైదరాబాదు

వస్త్ర సముదాయముయొక్క
ఆశ్చర్యకరమగు
ప్రదర్శనమును చూడుము

ప్రతివస్తువు
చేగుడ్డ మొదలుకొని
కోటుగుడ్డలవరకు.



EDSU Fabrics

E. D: 13

యడు) వస్త్రములు అలావుద్దీనుబిల్డింగ్, పత్థరుగట్టి, హైదరాబాదు

జిల్లాల ప్రజల నివేదనము

మిర్యాలగూడెము

(విలేఖరి)

పుస్తకసంఘము

గత అమావాస్యనాడు యథాక్రమముగా వర్తకులసభ సమావేశమైనది. మకానముల ధర్మాదాయము వసూలుచేసి జమచేయ నైనది.

దేవాలయము

స్థానికమగు శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివారి అర్చకులగు తంబళ్ల మల్లయ్యగారు భాద్రపద బ॥ ౭ నాడు పరలోక గతులైరి. వీరు శివాలయములో పూజ విధులను శ్రద్ధగా జరుపుచుండిరి. ఇట్టి యుత్తముల మరణమునకు విచారము తెలుపబడినది.

గ్రామసంఘములు

వైశ్యుల గ్రామసంఘముల పేర్లును, వాని కార్యదర్శుల పేర్లును, కేంద్రసంఘము కార్యదర్శులు కోరిన ప్రకారము వారికి వ్రాయించి పంపనైనది.

కాలమానము

హస్తమి కార్తెలో జొన్న నష్టము లేక విత్తనాలు ... లేదు. అయినను నోటలు అక్కడక్కడ ప్రయత్నింటూన్నారు. తాలూకాలో కొన్ని గ్రామములలో వర్షము చాలినంత కన్పడగానున్నది.

కారేపల్లి

అస్పృశ్యతపోతే అమీనుగంజు పోవునట!!
అమీనుకు చర్రత "బూచి"

౨౨-౯-౪౦ ఆదివారమునాటి సాయంకాలమున ఆరు గంటలకు ప్రత్యేకముగా అలంకరింపబడిన మంటపమునందు యువజన సంఘము యొక్క వార్షికోత్సవము శ్రీయుత పి. యస్. అక్షైకరుగారి యధ్యక్షతను జయప్రదముగ జరుపబడెను. సుమారు రెండువందలమంది సభనలంకరించిరి. ఉత్సవము నకై పలువురు వైశ్యులు మార్వాడీవర్తకులు, సింగరేణి కాలరీసునుండి వచ్చిరి. తాలూకా పోలీసు సబు ఇన్స్పెక్టరుగారు కార్యక్రమము పూర్తియగువరకు యుండి ఉపన్యాసములను ఆలకించిరి. సంఘమునకు సంబంధమగు శ్రీరామ దోవన్ పతాక వందనముతో కార్యక్రమము ఆరంభమాయెను. పిమ్మట శ్రీరాజలోచను సీతారామయ్యగారు భగవత్ప్రార్థన జరిపిరి. కార్యదర్శి నివేదిక చదివిన పిమ్మట అధ్యక్షులు ఆంగ్లమునందలి యుపన్యాసమును జదివెను. చాలమంది ఆంగ్లము నెరుగనివారు గనుక అధ్యక్షోపన్యాసము హిందీలోనికి అనువదింపబడి క్లుప్తముగ వివరింపబడెను. పిమ్మట గ్రంథాలయ యోజ్యతను గురించి శ్రీ చిలుకూరు శ్రీరాములు, జి. నారాయణరావుగారును, దేహపరిశ్రమను గురించి శ్రీజీలోకనాధ శాస్త్రిగారును సభను ... గురించి శ్రీ. కే. రామలింగయ్యగారును చక్కగా నుపన్యసించిరి. సీతారాం సేటుగారు సభ్యుల నుత్సాహపరచుటకును, కర్తవ్య నిర్వహణ మొనర్చుటకును ప్రబోధించిరి. తరువాత సేటు రాంగోపాలుగారు అస్పృశ్యతను గురించియు సేటు బాలప్రసాదుగారు ... హిందీలో మధురముగ నుపన్యసించిరి. అమీనుగారు అస్పృశ్యతను విషయమై యుపన్యసింప గూడదని తెలిపినకట్లో యంగీకరించిరి. ఇల్లెందలపాడు పత్రిక గ్రంథాలయ పత్రము సకాలదర్శనములు చదువబడెను. పిమ్మట శ్రీ. పి. యస్. రామచంద్రరావుగారు యువకోద్యమమును గూర్చి విపులముగను పన్యసించిరి. చరిత్రాంశములను ఉల్లేఖించినప్పుడు అమీనుగారట్టి విషయముల నుపన్యసింపరాదనిరి. చారిత్రక విషయము లుపన్యాసాంశములు కానేరకుట విచిత్రము. పిమ్మట అధ్యక్షుని యంతోపన్యాసము జరిగినతరువాత రాష్ట్రీయ గీతముతో కార్యక్రమము ముగింపబడెను. పిమ్మట ఉపాహారవిందును, సంగీత కాలక్షేపమును జరిగెను. (విలేఖరి)

బొట్టసింగారము
"ఖతం"

మనని బహిరంగసభ జరుపుటకై సుమారు ... నుండి ప్రభుత్వమువారితో నుత్తర ప్రత్యుత్తరములు జరుగుచుండెను కదా! ఈదఫ అర్జీలు తాలూకదారుగారు ముందే నిషేధ ౧౧౩౫౦ ఫా॥ ౨౦ అబాన్ ౧౩౪౯ ఫసలి ద్వారా కేంద్రసంఘ కార్యదర్శికి ఈ విధముగా జవాబు పంపిరి. "సదరుమాంజమ ప్రకారము కార్యము ఖతముచేయబడినది." సదరువారు ఏమని అజ్ఞాయిచ్చిరో తెలియదు!

కేంద్రసంఘ ప్రచారకుడు ఉన్నత వెంకటరామయ్యగారు, మడికొండ, ఫీరవంక, ఖాజీపేట, ముసీపేట, సుల్తానాబాదు మున్నగు ప్రదేశములందు పర్యటనము గావించి ఆయాస్థలములందు గ్రంథాలయములను స్థాపించుటకును, ఉన్నవానిని సరిగా నడిపించు విషయమున సలహానిచ్చుటకును ప్రయత్నించుచున్నారు. వీరి ప్రచారకులకు గట్టిసహింగా పురము. కావలసినవారు వారితో సహాయము పొందవచ్చును. (విలేఖరి)

జూలూరు

(స్వకీయ విలేఖరి)

ముచుకుందానదీ ప్రవాహము

౫ దినములవరకు మనుష్యుల యొక్క రాకపోకలు ఆగిపోవుట

గత గురువారము (౧౦-౧౦-౪౦) సాయంత్రమున మూసానది ఉప్పొంగివచ్చెను. ఈ జూలూరువారు నదిని దాటించుటకు ఏనుగునుంచుదురు గాన ప్రయాణికుల రక్షణకై ఏనుగును పట్టుకొని పొడవెల్లిమాదనిపేట ఏనుగును నీటిలోనికి తెచ్చి దాటుటకు ప్రయత్నించుచుండెను. కాని ప్రయాణికుల నదిని ఎప్పుడు దాటుదుమాయని చెప్పరానంతగా నదీ ప్రవాహమును చూచుచున్న మాపులకు నీరు తగినట్లుగా కనుపడుచున్నను ఏనుగు మునిగిపోవు నంతటి లోతుతోడనే ప్రవహించుచుండెను శక్యముగాక ఏనుగు మరలిపోవుచుండెను

వంతెనలేనిలోకువ

ఈ జూలూరు రేవున ప్రతిదినము వందలకొలది మంది నదిని దాటి అవలీవలకు పోవలసియుండును. ఇచ్చట వంతెన (బ్రిడ్జి) లేకపోవుటచే నదివచ్చి నప్పుడెల్ల ప్రజలకు చాల సంకటముగా నుండును. అప్పుడు నదినిదాటు నోరువారు తూర్పున ౩ మైళ్ళ దూరమునందున్న వలిగొండ వంతెనమీదుగా నైనను, పడమటి ౩ మైళ్ళదూరమున గల బొదర్ ఫాట్ పుల్ మీదుగానైనను దాటవలసి యుండును. అట్లుతిరిగి పోవలయుననిన బీదవృద్ధులకు పిల్లలకు స్త్రీలకు కష్టము.

ఏటిలోని గొండ్లవాని మరణము

సోమవారము (౧౪-౧౦-౪౦) నాడు ఏనుగొంచెముతగ్గెను. మనుష్యులు ఏనుగుపైన మాత్రమే ఏటిని దాటగల్గుచుండిరి. అట్లు దాటుటకు ప్రతి మనుష్యుడు (౨) అణాలు ఏటివానికివ్వవలసి యుండును. అట్టి పైకమివ్వజాలని ఒక గొండ్ల వృద్ధుడు కాలినడకతోనే ఏటినిదాట దలచిదాని రువ్వడికి ఆగలేక కొట్టుకపోయి ప్రాణముల బాసెను కొంతసమయముదనే అతని శవము దొరికినట్లు తెలిసెను. ఏనుగు పడ్డున లేవఫుడొక సైకిల్ సవారును గురువు బోయీలు దాటించిరి కాని అతని సైకలును తెమ్మనెప్పుడు నీళ్లవుడ్డికి ఆగలేక సైకిల్ను పట్టుకొనినగాని ... పోయెను. అతడు ఏదుగా అతడు గట్టెక్కెను కాని సైకిల్ మాత్రము ఏటిపాలైపోయెను.

బూరగంపాడు

(స్వకీయ విలేఖరి)

పాలవంచ రాజాగారి ... జ్ఞాపకము

పాలవంచఫ్రిద్రావల సంస్థానాధీశులైన మహారాజ్ సర్వరాజ్ వంత్ పార్థసారథి అప్పారావు బహద్దూరుగారు స్వస్థానమగు పాలవంచ ... లో పరమపదము నొందిరి శ్రీవారి జీవితములో నేపరిపాలనలు మున్నగు ... విచారకరమయిన ... యిప్పుడు సమస్థానమునకు కాబోవు ప్రభువు అనగా స్వర్గీయ రాజాగారి పెద్దకుమారుడు శ్రీరాజా విజయ అప్పారావు బహద్దూరువారు శాంతిస్వభావులు, ఉదారస్వభావులు, వీరు గత సంవత్సరము తమ తాతగారి యాజ్ఞానుసారము (రిసీడెంటు బహద్దూరుగారు పురిశేచుటకు వయసు సేవచ్చుడు) సంస్థానమందు పర్యటనము గావించియుండిరి. సంస్థాన ప్రజలు శ్రీరాజాగారి మరణమునుగూర్చి తమ సానుభూతిని తెలియజేయుచున్నారు. పరమేశ్వరుడు రాజాగారి ఆత్మకు శాంతి నొసంగును గాక!

నీటిప్రమాదమునుండి ౫ గురు రక్షింపబడుట

(పెద్దవేముల విలేఖరి)

సెప్టెంబర్ ౧౯వ తేది గురువారం సాయంకాలమున యీ గ్రామమునకు ౪ ఫర్లాంగుల దూరములో నుండు ఒకవాగునకు అకస్మాత్తుగా మంచిగా వర్షము కురియుటవలన గొప్పవరద వచ్చెను. అప్పుడు మేకలను మేపుచు వాగుదాటుచున్న గొల్లపిల్లవాడు ప్రమాదకరముగా వాగునడుమ చిక్కుకొనెను. ... కొందరు బెస్తవారు ... ధైర్యముచేసి కేకలుపెట్టినారు వీరికేకలు సమీపమునుండువారు వినిరి. కొందరుయీతగాండ్రు తాళ్ళద్వారా నామొద్దకేగి ... తాళ్ళద్వారా యేమి ... బయటికి లాగినారు. దైవానుగ్రహమువలన వట్టి ప్రమాదమునుండి రక్షింపబడిరి కాని వారు మేకలలో (౧౦౦) గొర్రెలు మేకలు నీటిలో కొట్టుకపోయినవి ... సొమ్ము కొట్టుకపోయినందులకు లోనుమున్నది. ... వర్షమువలన కొంటలు తెగిపోయినవి.

యీగ్రామమునుంచి ... మరియు కోటపల్లి యిలాకా సరహద్దుల గ్రామములకు పోవు ... వాగుకు ... బండ్లు ... ద్వారమున్నది. అందుచేత ... వర్షమువలన గండ్లుపడి పూర్తిగా ...

చెడిపోవుచున్నవి. ప్రతిసంవత్సరము యీ గ్రామము షాహుకారు లు తమ స్వంత ద్రవ్యమును ఖర్చుపెట్టి మరమ్మత్తు చేయుచున్నారు. యిట్టి గ్రామముల సంగతి యెవరు పట్టించుకొనవలెనంటే యే మున్సిపాలిటీయు లేదు. దీనిగురించి ప్రభుత్వ ఉద్యోగస్థులకు మొరపెట్టితే జవాబురాలేదు. ఇకనైన ప్రభుత్వమువారు వీధి దీపములయందున్ను బావుల యందున్ను దయచేసి సవరించుటకు ఆజ్ఞనొసగగలరని నమ్ముచున్నాము. యీసంవత్సరం హెచ్చువర్షములవలన బావులు మునుపటికన్న చాలా చెడిపోయినవి.

పాల్వంచ శ్రీభద్రాచలసంస్థానాధీశులు కీర్తిశేషులగుట

కుకునూరు గ్రామమునందు సంతాపసభ
(స్వయవిలేఖరి)

శ్రీరాజాబహద్దరువారు తమ రాజధానీనగరమగు శ్రీపాల్వంచయందు ఆరోగ్యభంగము చెంది స్వర్గస్థులైరను దుఃఖవార్త యీ గ్రామమునకు కొంచెము ఆలస్యముగ చేరినది. ఈవార్త విన్నవెంటనే ౧౯-౧౦-౩౬ తేదీన లోకల్ ఫండు స్కూలు విద్యార్థులు ఉపాధ్యాయుడు గ్రంథాలయసభ్యులు గ్రామాధికారులు ఉద్యోగస్థులు రైతులు వర్తకులు పోలీసులు మున్నగువారందరును శ్రీరాజావారి పటమును అశ్వారోహణ మొనర్చి విచారసూచకముగా అన్ని వీథులగుండ ఒక పెద్ద ఊరేగింపు జరిపి గ్రామములో యావన్మందికి యీవార్త తెలియజేసిరి. మరియు చాటింపులుకూడ వేయబడెను. ఈరోజున గ్రామములోని చిల్లరదుకాణములన్నియు మూయబడినవి. లోకల్ ఫండు స్కూలు శ్రీదేశోద్ధారక ఆంధ్రభాషానిలయము పోస్టాఫీసు శాఖా వగైరాలు రెండురోజులవరకును, సూచకముగ మూయబడినవి. వ్యవసాయదారులు నాగళ్లు కట్టక రైతులు వర్తకులు గ్రామాధికారులు ఉద్యోగస్థులు తమతమ పనులను నిలుపుదలచేసిరి. ఇదియేదినము సెల దినము. కుక్కునూరు అంతయు దుఃఖసూచకముగా కన్పడెను.

ప్రజలవిచారమును వెలిపుచ్చుటకుగాను రైతులపక్షమునను వర్తకులపక్షమునను ఆంధ్రభాషానిలయపక్షమునను గ్రంథాలయపక్షమునను ఉద్యోగస్థులపక్షమునను సాయంకాలము శ్రీరామమంటపము పైనఠణ్పబడిన సభాంగణమందు సాయంత్రము ౫ గంటలకు ఒక సభ యేర్పాటు చేయబడెను. మ॥ రా॥ శ్రీ కేశవరావు గారు అధ్యక్షతవహించిన ఒక పెద్దసభ సమావేశమైనది. ఈసభా సమావేశమునకు గ్రామ పెద్దలు ప్రజలు యిచ్చోట కలిసిరి. శ్రీవారి యీగ్రామమునందు నివసించు కాలమును స్మరించుటవలననే విశదమైనదనియు సంస్థాన చరిత్రములో నేడు చాలదుర్దినమనియు యిచ్చోటి ఉపాధ్యాయులను గ్రంథాలయ కార్యదర్శులు నగు శ్రీయుత కో. పెం. రా. ల. హా. శర్మగారు ప్రారంభించిన అధ్యక్షోపన్యాసము. పిమ్మట అన్నపులు కేశవరావుగారు లేచి శ్రీరాజావారివిగూర్చి చెప్పుటకు ఆనుకొంటె యిచ్చట ప్రజలకే యెక్కువగా తెలియునవియు తమకు శ్రీరాజావారితో పరిచయము లేనప్పటికి తాము తాలూకాలోనికి ఉద్యోగములోనికి వచ్చినది లగాయతు శ్రీరాజావారు ఉద్యోగస్థులయొక్కయు ప్రజలయొక్కయు కష్టసుఖములను గుర్తించుచుండిరని వినుచుంటిమనియు అట్టివారు కీర్తిశేషులైనందుకు చాలవిచారించుచు సానుభూతిని సూచించుచు కొన్ని వాక్యములలో ఉపన్యసించిరి. పిమ్మట క్రింది తీర్మానములను శ్రీ శర్మగారు ప్రతిపాదించిరి.

(౧) మహారాజశ్రీ రాజా పార్థసారథి అప్పారావు సవై అశ్వారావు బహద్దర్ జమీందారు వారు పాల్వంచ పరగణా సంస్థానాధీశులగు శ్రీరాజావారు కీర్తిశేషులగుటవలన ఈసభవారు అపరిమితవిచారమును వెలిబుచ్చుచు శ్రీ ప్రభువు వారి ఆత్మకు శాంతి భగవంతుని ప్రార్థించుచున్నారు.

(౨) శ్రీవారి జ్యేష్ఠపుత్రులును ప్రస్తుతసంస్థానాధీశులునగు మహారాజరాజశ్రీ శ్రీరాజాపార్థసారథి అప్పారావు సవై అశ్వారావు బహద్దర్ జమీందారు ప్రభువువారి పాలనమునందు ఈసంస్థానము చిరకాలము అభ్యుదయముగ వర్ధిల్లవలెనని భగవంతుని ప్రార్థించుచు ఈసభవారు కోరుచున్నారు.

ఈ తీర్మానములగూర్చి శ్రీశర్మగారు మాట్లాడుచు ఈసంస్థానము పెద్దగట్టు సామ్రాజ్యమునకు పూర్వమునుండి యేలుబడి ప్రతాపరుద్రునిచేత అశ్వారావు బిరుదునుపొందిన ప్రసిద్ధ తెలంగాణాలో ప్రాచీనమైన సంస్థానము అనియు తమ జీవితమంతయు ధారపోసి శ్రీరాజావారు ఈ సంస్థానమును సంపాదించి సుమారు ౪౦ సంవత్సరములనుండి ఏకచ్ఛత్రాధిపత్యముగ స్వాతంత్ర్యమునకు ప్రజాపాలనము సంరక్షించుచున్న ప్రభువు లనియు ప్రభువులకు పూర్వులను ... కల్గించినదియు ఆంధ్రప్రభువుల సద్గుణములలో ... ఆంగ్లేయులతో మెలగుచు ... రాజావారు కీర్తిశేషులగుటచే సంస్థానమునకు ఎంతయో లోపము కలిగినదనియు గూర్చియు చాలసేపు ఉపన్యసించిరి. పిమ్మట అందరులేచి నిలబడి ఈ తీర్మానముల నామోదించి శ్రీరాజావారి యాత్మశాంతికై పరమేశ్వరుని ప్రార్థించిరి. అంత్యమున సభముగిసెను. ఓం శాంతిః శాంతిః శాంతిః.

శ్రీ దేశోద్ధారక ఆంధ్రభాషా నిలయము కుక్కునూరు

దసరా కార్యక్రమము

గ్రంథాలయపక్షమున మూలానక్షత్రపు రోజున ప్రత్యేకమున నిర్మింపబడి శృంగారము గా నలంకరింపబడిన సరస్వతీ మంటపమునందు యథావిధిగ సరస్వతీపూజ జరుపబడెను. శ్రీయుత శర్మగారు సరస్వతీకథను జదివిరి. ఎల్లరికిని ఫలహారాదులొసంగబడెను. విజయదశమినాడు రాత్రి భజనసమావేశము లు జరిగెను. విజయదశమిరోజున శ్రీయుతశర్మగారు విద్యార్థులతో సరస్వతీపటమును నూరేగింపుచేయుచు మాతృభాషా ప్రబోధముతో గ్రామసంకీర్తనము గావించిరి. సాయంకాలము శ్రీరామమంటపముపైన శమీపూజగావింపబడి ఎల్లరకు ఫలహారములొసంగబడెను. శ్రీ సరస్వతీదేవి సాన్నిధ్యమున శ్రీశర్మగారు ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు ప్రొఫెసరు లగు పండితరాయప్రోలు సుబ్బారావుగారు రచించిన ఆంధ్రదేశప్రబోధకపద్యములను విజయదశమి వృత్తాంతమును చదివి వినిపించి సభాసదుల నుత్సాహపూరితుల గావించిరి. ఇటుల జయప్రదముగ నిచట విజయదశమిపండుగ జరుపబడెను.

సదాశివపేట

(విలేఖరి)

దొంగవాలంటీయరు

కొంతమంది దొంగ స్వదేశీయ వాలంటీయరు లనియు స్వదేశీవస్త్రవిక్రయమునకై కాంగ్రెసువారు తమను నియమించిరనియు అంత మంచివికానటువంటి వస్త్రము లు నిజమైన స్వదేశీయని ప్రచారముచేసి దేశీయులకు బాధను కల్గించుటకై స్వల్పధరలకు విక్రయించుచున్నారనియు అట్టి వస్త్రములను కొని కాంగ్రెసుకు సహాయపడుడు దేశాభిమానము నా చూపించుడని గ్రామస్థులను మోసపుచ్చి సుమారు వంద రూప్యములను పోగుచేసుకొని పక్కరి మూడు దినములు గడువుపెట్టి వస్త్రముల తెచ్చియిచ్చెదమని సుమారు మాసము దినములు గడచినను హైదరాబాదు కాంగ్రెసు నాయకులేగాని స్వదేశీయులుగాని యిట్టివారిపై చర్యపుచ్చుకొనవలసినదని ప్రజలు కష్టపడియున్నారు.

దీపములు

౧౯౩౫వ ఫసలీలో దీపములకొరకు వసూలుచేయుబడు మొత్తమునుండి ఆయినప్పటికిని దీపములు వేయకపోయినను ౧౯౩౪, ౩౫, ౩౬వ సంవత్సరముల మొత్తము జిల్లాధికారులు వసూలుచేయుటచే స్థానిక పత్రికలు మొదలైనవారు జారివారు గతరెండుసంవత్సరములను మాఫీ చేసి ౧౯౩౬ సంవత్సరమునుంచి వసూలు చేయవలెనని యు సదాశివపేటచేత నిలువయున్న మొత్తములో ౧౫౦౦

తెచ్చినారని గోష్ఠియందు తెలియజేసిరి. ... సంవత్సరమందలి ... సంవత్సరము ... మొత్తముగా ... రోజునుండి ... ఆరంభించవలెను.

ఉపద్రవము

(విలేఖరి)

ఎల్లజాల భువనగిరి (తాలూకాలో) దసరానాడు ఒక మనిషి తాండాలో కుపాకీమందు బోసుకొని పేల్చివేసెను. యావజ్జనులు గుమిగూడి దప్పుచప్పుడుతో కుపాకి దెబ్బలతో పోవుచుండిరి. ఒకమనుష్యుడు తాండాలో బడెను. వెంటనే భగ్గుమండి కుప్పదిమంది బట్టలుగాలి శరీరములపై బొబ్బలెక్కి లేవలేకుండాపడియున్నారు. ఇద్దరు మనుష్యులు బ్రతుకుట మిక్కిలి కష్టము. కుపాకీమందు ప్రతి సంవత్సరము లక్షలకొలది పాడుచేసి యెంతో ఉపద్రవము చేయుచున్నది. కాని దీనిపై మమతను దేశీయులు విడువకుండుట శోచనీయము.

వెట్టిచాకిరివిషయము ఏర్పాట్లు

౧౫-౧౦-౧౯౩౬:— కరీంనగరము జిల్లా యందు వెట్టిచాకిరి వగైరాలు నౌకరి ఇనాము ప్రదానము గాను నైజాము ప్రభువుగారు ఇచ్చిన ఫర్మానును శిరసావహించి మాలమాదిగ జాతిలో యున్న సురవస్తులు తొలగించుటకు ఆదిహిందూ సాంఘిక సేవాసమాజ గౌరవకార్యదర్శిగారగు వి. శ్రీకిషన్ బ్యారిస్టరు అట్ లా గారు సదర్ హైకోర్టువారిపై పిటిషన్ పంపగా సంఘములు స్థాపించుటకు ఆజ్ఞయిచ్చియున్నారు.

మరియు పట్వారీలు విషయములోకూడ జనాబ్ సాహెబ్ గారు ప్రెసిడెంటుగారు సంఘప్రచారమునకు గస్తీలు పంచుటకు ఆజ్ఞయిచ్చియున్నారు.

కొన్ని ఆదిహిందూ సొసైటీ కరీంనగరుయొక్క జవాండ్లు వగైరాలు మున్నగువారు యెవరున్ను తమపనికి అటుముకలుగజేయకుండా యిండ్లలో మాల నెదుకుచున్నారని పటేలు పట్వారీలు యీబీదజనులను మాల మాదిగ వగైరాలను ... యెంతో అభిమానము చూపవలెను. వారిమీదికిపోయిన చాలా మాముళ్లుకష్టములు నాయకులు జారి వ పోలీసువారు లగు కర్నల్ ట్రెంచ్ దొరగారివద్ద నివేదించుటకు ప్రజల పక్షమున్నది పర్యవసానము తెలుపబడును.

ఇట్లు విధేయుడు
పీసరిపీరన్న పంతులు
ప్రచారకులు హైదరాబాదు

ఆంగ్లో-ఐరిషు సంబంధములు

ఒటావా ఆర్థిక మహాసభకు వెళ్లినప్పుడు ఐర్లండు ప్రెసిడెంటు డీవెలరాగారు తమదేశపు గవర్నరు జనరలగు మాక్నీలుగారు రాజీనామా నిచ్చినగాని తాము ఇంగ్లండునకు చెల్లింపవలసిన భూవార్షికములను గురించి బ్రిటనుతో సంప్రదించనని గట్టిగా చెప్పిరి. ఎట్టకేలకు బ్రిటీషు ప్రభుత్వమువారు డీవెలరాగారితో సంధి కుదుర్చుకొనుటకు ఒప్పుకొనిరి. మాక్నీలుగారు రాజీనామా నిచ్చిరి. అక్టోబరు ౧౪ తేదినాడు రాయబారములను సాగించుటకై డీవెలరాగారు లండనుకు ౧౩ వ తేదినాడు వచ్చిరి. ఈలోపల మొదట డీవెలరాగారు భూవార్షికములను చెల్లించుటకు నిరాకరించినప్పుడు యింగ్లండు ఐర్లండు నుంచి వచ్చు వస్తువులమీద సుంకము వేసి యింగ్లండు భూవార్షికములను రాబట్టుకొనుటకు మొదలుపెట్టెను, ఐర్లండు ప్రభుత్వమువారును బ్రిటీషువారి సరకులపై సుంకము వేసిరి. రాయబారములు పూర్తియగునంతకాలము యీ సుంకములను త్రోసివేయుటకు వీలుకాదని రెండుపక్షముల వారును వప్పుకొనియున్నారు.

అక్టోబరు ౧౪ వ తేదినాడు సమాధాన సభ ఉదయం ౧౧ గంటలకు మొదలుకొని 1 గంటవరకును తర్వాత 3 గంటలకు మొదలుకొని ౫-౩౦ గంటలవరకును జరిగెను. సభ ముగిసినతర్వాత ఖామునగారు సమాధానము కుదురలేదని ప్రకటించిరి. ఇందుకు కారణము చూడగా, ఐర్లండువారు తమకు మధ్యస్థుల మూలమున భూవార్షికములను చెల్లించు విషయములో వచ్చిన వివాదమును పరిష్కరించుకొనవలెనని కోరినందున, ఆ మధ్యస్థులు సామ్రాజ్యములోని వారుగా యుండవలెనా లేక బయటివారుగానే యుండవలెనా అను ప్రశ్న వచ్చినది. బ్రిటీషువారు సామ్రాజ్యము వెలుపలనుండు దేశముల నుండి మధ్యస్థులను గ్రహించుట సామ్రాజ్య గౌరవమునకు లోటు అని తలచుచున్నది. డీవెలరాగారును వారి యనుచరులును సామ్రాజ్యమునందుండి మధ్యస్థుల గ్రహించినచో న్యాయము సరిగా విచారింపబడదని యనుమానించుచున్నారు. ఇందువల్ల సమాధాన ప్రయత్నములు భగ్నమైనవి. ఇప్పుడింత యేమనగా, డీవెలరాగారు బ్రిటీషువారే. యింకా మాకు ౩౦ కోట్ల నవరసులు బాకీ అనుచున్నారు. ఐర్లండులో ఇప్పుడు గవర్నరు జనరలే లేడు.

హిందూ మహమ్మదీయ సంబంధములు

గాంధిమహాత్ముని యుపవాసమువలన వర్ణహిందువులకు ఆదిహిందువులకును ఒడంబడిక కుదిరెను. దీనిని చూడగానే కొందరు మహమ్మదీయనాయకులు తాముకూడ హిందువులతో సఖ్యము కుదుర్చుకొనుటకు యిదియే తగినసమయమని తలచిరి. ఈయుద్దేశ్యముతో షౌకతాలీ, మౌలానా అబ్దుల్ కలాం అజద్, సయ్యదు మామూదుసా[illegible] పండితమాలవ్యాజియాదిగార్లతో కలిసి పూనాలో సంప్రదించిరి. గాంధిమహాత్ముని ఎర్వన ప్రభుత్వమువారిచే నిరోధింపబడినందున వారు పాల్గొనజాలకున్నారు. ఎక్కువను జరిగిన భాషణాల ఫలితముగా అన్నిపక్షముల ముసల్మానులుకలిసి లక్నోలో 15,16 తేదీలలో ఒకసభగావించి వారివివిధాభిప్రాయములను ఏకమత్యదశకు తేవలెనని నిశ్చయింపబడెను. డాక్టరు అన్సారీగారును, మదరాసు మహమ్మదీయనాయకులును, ఖిలాఫతు సంఘానుచరులును, సభవలన యెంతో లాభము కలదని తమ యభిప్రాయమును ప్రకటించినారు. సర్ మహమ్మద్ యిక్బాల్, డాక్టర్ షఫత్ అహమ్మద్ ఖాన్, సర్ మహమ్మద్ యాకూబుగార్లు ఆహ్వానింపబడినను లక్నోసభకు పోవ నిరాకరించినారు. జిన్నాగారు రెండవ రౌండుటేబిలుసభలో అడిగిన ౧౪ షరతులకు హిందువులు ఒప్పుకొనెడుపక్షముననే గొప్ప లక్నోసభకు విలువయుండదని వాదించుచున్నారు. షౌకతాలీగారు చెప్పునదేమనగా లక్నోసభ హిందువులతో సమాధానము కుదుర్చుకొనుటకుకాదు, ముఖ్యముగా మహమ్మదీయుల ఏకమత్యమును స్థిరముగా సంపాదించుటకు అని మౌలానా షౌకతాలీ, అబుల్ కలాం అజద్, సఫీదావూద్, ఆసఫాలీగార్లు సభకు వచ్చిరి. బారిష్టర్ ఆసఫాలీగారును మరిపెక్కుమంది ఉలేమాలును ఢిల్లీనుండి వచ్చిరి. మదరాసు మహమ్మదీయుల ప్రకటనలు సభకు అనుకూలముగనేయున్నవి. [illegible] జయుస్సేనగారు మున్నగు ముస్లింకాన్ఫరెన్సు ప్రముఖులు సభలో పాల్గొనుటకు రాకపోయినను, నాయకులతో విడివిడిగా సంభాషించుటకు అయినను వచ్చిరి. అనేక మహమ్మదీయ పక్షములు ఏకాభిప్రాయముతో ౧౬ వ తేదిన ఒడంబడిక కుదుర్చుకొనిరి. సభలో చర్చ ౧౪ షరతులగురించి జరుపబడెను. మహమ్మదీయులకిచ్చెడు ఎక్కువస్థానములు ప్రతిరాష్ట్రమందున అధమపక్షము మాక్డొనాల్డుగారి సాంఘికపరిష్కారమునననుసరించియైన యుండవలెనని యు రాష్ట్రములయందు ప్రభుత్వములు ప్రజలకు బాధ్యత కలిగియుండవలెననియు, తీర్మానించినట్లు తెలియుచున్నది. హిందువులతో రాయబారములను జరుపుటకై ఈసభ ఫలితముగా ౨౦ మంది ముసల్మాను నాయకులు నియమింపబడినారు హిందువులను కలిసి తమసమ్మతినిచ్చుటకుగాను, యిప్పుడు వెంటనే యీ ఒడంబడిక హిందువులకు తెలియజేయబడును. ఒడంబడిక కుదిరినందుకు తమసంతోషమును దెల్పుచు మౌలానా షౌకతాలీగారు యిట్లు చెప్పిరి. "౧౯౧౬వ సాలులో లక్నోలో ప్రారంభమైన సాంఘికవిభేదములు, యిప్పుడచ్చటనే అంతరించినవి. ఇంకపక్షములోపల భారతదేశము సకలతయు ఏకమత్యముసిద్ధింపగలదు." ఈవార్త తెలియగానే లండనులోనున్న భారతకాంగ్రెసువారు, సంతోషములో "మన సోదరుడు షౌకతాలీ దీర్ఘాయుష్మంతుడగుగాక" యని సంతోషధ్వనులు చేసిరి.

భారతీయసతుల ధర్మము

సిప్పెనమ్మగారి బోధ

భారతవర్షమువలె తక్కిన దేశములలోకెల్ల ఆయుష్షు తక్కువ. నానాటికి తగ్గుచున్నది. ౧౮౮౧ లో భారతవర్షమందు ప్రతిమానవుడును సం॥ ౩౦-౧/౨ సంవత్సరములు బ్రతుకగలిగియుండెను. అప్పుడమెరికాయందు సరాసరి ప్రతిమనుజుడును ౩౦ ఏండ్లు బ్రతుకగలిగియుండెను. ౧౯౩౦ లో భారతదేశమునందు ఆయుష్షు ౨౨ సంవత్సరములకు తగ్గెను. అమెరికాలో ౫౮ సంవత్సరములు ఉండెను.

ఇందుకు అనేకులు యీక్రింది కారణములను సూచించుచున్నారు. కాని అవి ప్రధానమైనవికావు.

పత్రికల వృద్ధి

ఇండియాలో పత్రికలు యింకను ప్రారంభదశయందేయున్నవి. కొత్తగ ఆయుష్షాయు విషయమున యెక్కువ[illegible]ప్పును చేయజాలవు, మరియు అమెరికాలో పత్రికలవృద్ధితో పాటు ఆయుర్వృద్ధియు కన్పట్టుచున్నది.

కరువు

ఆయుష్షును తగ్గించుటయందు కరువులు పూర్వము కారణముగా నుండియుండవచ్చును గాని, సారవంతమైన ప్రదేశములనుండి భోజనపదార్థములను [illegible] తగిన సౌకర్యములుగల [illegible]యందు మాత్రము కాదు.

అంటురోగములు

మనుష్య అంటురోగములు కారణముగా నుండెను. కాని యిప్పుడట్లుకాదు. వైద్యులును [illegible] వారును అంటువ్యాధులను ఎక్కువగా అణచివేయుచున్నారు.

బాల్య వివాహములు

బాల్యవివాహములును పర్దాయును సంఘ సంస్కారములవలన తగ్గిపోవుచున్నవి. అందువలన అవియును కారణములుకావు.

మరి నిజమైన కారణము ఏది? హైదరాబాదులో ౧౦౦ మంది శిశువులకు ౨౦ మంది మరణించుచున్నారు. ఘోరము! ఈశిశుమరణముల సంఖ్యతగ్గుచో ఆయుర్దాయము చాలవరకు పెరుగును. ఈ సందర్భమున ప్రతిస్త్రీయును, తన ధర్మమునిభావించి, ప్రయత్నము మరియు అయుక్తమైన హేతువులను లేకుండునట్లు చేయుటకు యత్నింపవలయును. ఈ క్రింది కారణములు.

అజ్ఞానము

అనేక భారతీయ స్త్రీలకు ఆరోగ్య సూత్రములు, శిశుసంరక్షణ, భోజనవిధానములు, వ్యాయామము, పరిశుభ్రతయు మున్నగునవి తెలియవు. వీనిని ప్రతిస్త్రీయు తెలుసుకొనవలయును. ఇట్లు చేసినయెడల శిశువులయొక్క ఆయుష్షును వృద్ధిచేయగలుగును.

మూఢ విశ్వాసములు

ప్రతి జాతియొక్క పురోభివృద్ధికి మూఢవిశ్వాసములు ప్రతిబంధకములు. ఈవిషయములో యిండియాదేశము ప్రసిద్ధిజెందియున్నది. శిశుసంరక్షణమును గూర్చి కొన్ని మూఢవిశ్వాసములు ప్రబలియున్నవి.

భోజనవిషయమున ప్రతివారికి శిశువున్న సమానమే. [illegible] పండ్లరసము వాతకారకమని వాడుకయుండెను. చింతపండు రక్తమును తగ్గించును, మజ్జిగయందు మామిడిపండ్లు సరుపులను కలుగజేయును. ఇన్నివాదనలున్నవి.

కృత్రిమమైన భోజనములు

ప్రపంచమందంతటా భోజనవిషయమునను, అలవాటుల విషయమునను కృత్రిమమైన వాడుకలకై మనసెత్తుచున్నది. బలమునిచ్చు భోజనపదార్థములు సామాన్యులకుకూడ లభించునంతటి యెక్కువగునట్లు దేవుడు యేర్పాటుచేసియున్నాడు. మనము వాటికి మెరుగుపెట్టబోయి, వాటి సారమును తీసివేయుచున్నాము. బియ్యము నునుపుచేసి, నిరుపయోగము చేయుచున్నాము. తెల్లపిండికై గోధుమల సారమును గోల్పోవుచున్నాము.

దేశభక్తి భ్రమ

అది దేశభక్తి గాదు, పక్షభ్రమ. ఇందువల్ల మనము ఒక ఆచారము ప్రాచీనమనియు భారతీయమనియు సదోషమైనను కూడ విడువలేకున్నాము. మన దేశభక్తి నిజమైనచో మనము మనదేశము శ్రేష్ఠముగా నుండవలెనని యాశింపవలయును. ఏదైనను అది ప్రాచీనమైనను వదలవలెను.

ఈక్రిందివి ప్రీతి సూత్రములు:—

(౧) ఆరోగ్యవిషయ, శిశుసంరక్షణ, ఈవిషయములను ప్రతిస్త్రీయును చక్కగా తెలిసికొనవలెను.

(౨) మూఢవిశ్వాసములు సత్యదృష్టితో పరీక్షింప బడవలెను.

(౩) ఆరోగ్యము కొరకు భుజింపవలెను, ఆచారమును భుజింపరాదు. ఆరోగ్యమునకు వ్యాయామము ముఖ్యమైనందున వ్యాయామము చేయవలయును.

(౪) దేశప్రేమ, దేశమునకు మేలుచేసి, అందరి జీవితమును బలయుక్తముగాను, సారవంతముగాను చేయుటకై యుండవలయును.

గోలకొండ పత్రిక
ఆంగీరస నామసం॥ ఆశ్వీజ ॥ ౧
బుధవారము

హైదరాబాదు రాష్ట్రమున సహకార సంఘముల స్థితి

ఆశ్వీజ ౯ వ తారీఖున హైదరాబాదు నందు జరిగిన హైదరాబాదు కేంద్ర సహకార సంఘమహాసభలోని పెద్దలుగారి ఉపన్యాసము లను జూచిన యెడల నీ రాష్ట్రమందు సహకార సంఘములస్థితి వ్యక్తమగును. ౧౯౨౦ సంవత్సరమునుండి చేసిన ప్రయత్నముల వలన సభ్యుల సంఖ్య ర౦ వేలకు పెరిగిన ౨౦ వేలయుచున్నది. సాధారణముగా పల్లెల జనులు విద్యా విహీనులు, వివేక శూన్యులు వారికి ౧౦౦ కి ౧ చొప్పున మాత్రము జయ ముగాంచ గలరు, వారిని ద్వేషించు లాభమునకై పీడించు నష్టము కలుగచో చెప్పవలయునా. కావున సహకారాధికారులింకను ప్రబల ప్రయత్నములుచేసి వానిని వృద్ధిపరచుచుండవలె. ముఖ్యముగా ప్రస్తుత స్థితియందు రైతులకు పరిసరములోని షావుకారులవద్ద అప్పు తీసుకొనుటవలని కష్టములను బోధించుట కష్టము. అప్పు వారికి తగినపడునది సహకార సంఘములలో తాము చెరిన తరువాత కలిగిన నష్టమే పల్లెల వర్తకులు మొదట విపరీతపు వడ్డీలను విధించుచున్నను, అప్పు వసూలు మాట కువచ్చునప్పటికి, కొద్ది పెద్దలకు భయపడెదరేమో తెలియదుగాని పెద్దలకు భయపడరు, లేదుచుగా అసలతోపాటు వడ్డీ ఇచ్చుటయందు సహకార సంఘములన్ననో వారికూడ పొందుపరిచిన యిచ్చిన అప్పులను వసూలుచేయుటకు కూడ నష్టము రైతులకు అసలు జీవనాధారమగు భూమికూడ లేకుండ పోవునని నుడివిరి, అప్పు తీసికొనక జరుగదనుకొను రైతుకు సహకార సంఘములు చాల సహాయము చేయజాలవు.

కొత్వాలుగారు తమ యుపన్యాస మందు చెప్పినటుల రైతుల లోపములే కొంతవరకు సహకారోద్యమాపజయ హేతువులనవచ్చును. వారిలో అప్పుచేసియైనను వివాహాది తద్దినములకు ఎక్కువ ఖర్చుచేయు అలవాటు గలదు. అట్టి సందర్భములయందు మొట్టమొదలనే సహకార సంఘాధికారులు, యే కార్యముకొరకు అప్పు కావలయునని యడిగెదరో విచారించి ఆకార్యములకిచ్చు అప్పు ప్రతిఫల మివ్వగల్గిన దేగాని అప్పు యిచ్చియుండకూడదు. నిబంధనల ప్రకారము యీ రక్షణ చేసియుండినచో పల్లెల జనులు తీసికొన్న అప్పును, మొదట తెల్పియుండిన కార్యమునకుమాత్రమే ఖర్చుబెట్టుచున్నారో లేదో యని తరువాతకూడ గమనించియుండిన సహకార సంఘములు రొఖ్ఖము వసూలుకాని బకాయిలు యిప్పటి విపరీత సంఖ్యను (౬౦ లక్షలు) కు వచ్చియుండెడివి కావు.

ఇంతియుగాక భూమి పెద్దలకూడ యెక్కువైనచో రయితులు అప్పుపెట్టుట కష్టమగును. వ్యవసాయమున్న ఒకప్పుడు సరిగా పండవచ్చును పండకపోవచ్చును యెక్కువ శిస్తులు, పంటలు నీరసముగనున్నప్పుడు రైతులపై భారము మొక్కువచేయును. కావున నే సర్కారువారు విశాల హృదయముతో పంటలు హీనమైనప్పుడు వారికి శిస్తును మాఫీచేయుచున్నారు ఈ కాలపు పంట స్థితులు చూచినచో రైతులకు భోజనమునకు కూడ మిగిలించుకొను శక్తి లేదనవచ్చును. సహకారసంఘముల బ్యాంకులలో పొదుపుచేసుకొనగలరు

ఇది ప్రధానముగ జరుగవలసినది. పనితోపాటు రైతులసంపాదనశక్తి వృద్ధిపొందవలయును. ఇందుకు వారి వ్యవసాయజ్ఞానము ముఖ్యముగా అభివృద్ధికావలయును. నవీనసాధనములతోను, నవీనవ్యవసాయ జ్ఞానసహాయముతోను, సేద్యమువలన రైతులయెక్కువలాభము పొందుటకు వీలగును. ఇందుకు అవసరమగు యేర్పాటులను సర్కారువారుగావించ ప్రయత్నించుచున్నందులకు ప్రశంసనీయులు. ఇదియుంగాక ప్రతిఫలము లేని కార్యములకు అప్పుచేయు దురభ్యాసము తొలగిపోవలెను. నిసనిగ లేదు మద్యపాననష్టములను గురించి పల్లెలలో యెక్కువగా ప్రబోధము జరుగవలెను. ప్రజల నిరుపేదకతలు కావలయునన్న విద్యాభ్యాసోచితవిద్యను వారికి ప్రసాదింపవలెను. పలువు గ్రామస్థులు భోజనమునకే సంపాదించుట దుస్తరముగుచుండ విద్యకు ఖర్చుపెట్టగలశక్తి గల్గియుండరు

కొత్వాలుగారి యుపన్యాసములో గమనింపదగినది మరియొకవిషయముగలదు. అదేమనగా పల్లెలలో పటేల్పట్వారీలు, అసలే క్రుంగియున్న రైతులమీద మరింతభారము వేయుచున్నారు అన్యాయముచే తమయదృష్టము పై యుద్యోగస్థులకు తెల్పుకొనజాలని యీపల్లెవారి విషయమున సర్కారువారు మరింతశ్రద్ధ వహింపవలసియున్నది

ఇట్లున్న రైతులు స్వయంకృషిచేయ నవసరము లేదని మాయభిప్రాయముగాదు గ్రామవాసులు కూడ మహోన్నతపదవహించిన నిజాముగారు తమ ప్రజలకిచ్చిన హక్కులను సౌకర్యములను దెలిసికొని వానిని భద్రముచేయుటకేవలమైన ప్రయత్నించిన వారిచర్యలను సర్కారువారికి వెంటనే తెలుపుకొనిన న్యాయము దొరకకమానదు.

ముఖ్యముగా క్షేమము నెప్పుడలచిన దేమనగా, రైతులు సహకారసంఘములు నిజములో నష్టకారకములు గావని గుర్తింపవలెను. అయితే సభ్యులు వివేకవంతులైయుండి సంఘముల కార్యములు, చక్కగా నడుపబడవలెను. ఇప్పుడైనను సహకారాభిమానులును, రైతులును సర్కారువారును మేముసూచించిన పరిస్థితులను పరిశీలించుటకు వెంటనేయత్నించుచో, సహకారోద్యమము అచిరకాలముననే విశేషజయము నొందగలదు. అటుల జరుగగలదనియే మేమునమ్ముచున్నాము.

హైద్రాబాదు కేంద్రసహకారసంఘ మహాసభ

౯ వ అనూరు

హైదరాబాదు మహాసభ ౯ వ తేదీ శుక్రవారమునాడు సర్ అక్బరు హైదరీగారి సమావేశమునందు జరిగినది. సభకు జిల్లాలనుండి నూరాఘ ౪౦౦ ప్రతినిధులు వచ్చియుండిరి. కొంత కార్యక్రమము జరిగినపిమ్మట సర్ హైదరీగారు ఇతర కార్యాంతరముచే వెడలిపోవలసి వచ్చెను. శ్రీయుతులు రావుబహద్దరు ఆరవముదయ్యంగారును రాజా బహద్దరు వెంకటరామారెడ్డి కొత్వాలుగారును అధ్యక్షులవారు సహకారోద్యమమునకు చేసిన సేవను సహాయమును ఉగ్గడించుచు సభాపతులకు కృతజ్ఞతా వందనము లర్పించిరి. పిమ్మట పై కేంద్ర సహకార సంఘాధ్యక్షులగు శ్రీయుత రాజాబహద్దరు వేంకటరామారెడ్డి కొత్వాలుగారు సభకధ్యక్షత వహించిరి.

